వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 27 డిసెంబర్ 2023

## గురుకుల పాఠశాలను ప్రారంభించిన ఎంపీ , ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమంఠం, డిసెంబరు 26 ప్రభాతవార్త



మండల పరిధిలోని తోట్లపల్లె గ్రామ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలను మంగళవారం ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌బాబులు ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాలలో 1000 మంది విద్యార్థులు 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునేలా రూ.21కోట్లతో పనులు చేపట్టామని, ఇందులో అధునాతన వసతులతో కూడిన హాస్టల్ , భోజనశాల, లైబ్రరి, ఉపాధ్యాయుల క్వార్టర్స్ అన్ని కలియ తిరిగారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీకి ప్రజల నుంచి అర్జీలు అందించగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మీదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

బద్వేలు డిసెంబర్ 26, ప్రభాతవార్త



అనఘాదేవి దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి సందర్భంగా మంగళవారం సామూహిక దత్తాత్రేయ వ్రతం ఏర్పాటు చేశారు. ఈ వ్రతం ప్రదీప్‌స్వామి, శ్రీను, వీరేష్ స్వామి ఆధ్వర్యంలో భక్తాదులచే జరిపించ బడింది. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం ఏర్పా టు చేశారు. కార్యక్రమాన్ని శారద, యానాది రెడ్డి, లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# అంబరాన్నింటిన ఆడుదాం ఆంధ్ర సంబరాలు



కబడ్డీ క్రీడలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరిషా పియస్

రాయచోటి,డిసెంబర్26, ప్రభాత వార్త :

ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో క్రీడలను ఒక భాగంటా అలవర్చుకొని అరోగ్య వంతులుగా జీవించాలని సదాశయంతో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరిష పియస్ స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ బాషా, వాలీబాల్ జాతీయ క్రీడాకారిణి వసుమతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా వరకు చదువు కునేటప్పుడు మాత్రమే క్రీడలలో పాల్గొని ఆ తర్వాత వాటిని మరిచిపోతాం. నేడు అలా కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి ఉంచి శారీరక ధారుడ్యం మెరుగుపరుచుకోవాలని ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలను చేపటడ్డం జరుగిందన్నారు. మన రాష్ట్రంలో ప్రతిభ కలిగిన వారు వెలుగులోనికి రావాలం టే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. ఎక్కడో చిన్న చిన్న గ్రామాల నుండి పెద్ద క్రీడాకారులు వెలుగులోనికి వస్తున్నారన్నారు. దేశంలో జరిగే ఐపియల్ లో పాల్గొనే క్రీడాకారులు సగం మంది పల్లెల నుండి వచ్చిన వారే అన్నా రు. కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్‌మెంటన్‌లలో కూడా రాష్ట్రంలో ఉన్న ప్రతిభా వం తులను వెతికి తీసేందుకే ఈ కార్యక్రమం అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు జరి గేలా క్రికెట్ స్టేడియంను తీర్చి దిద్దుతామని రంజీ మ్యాచ్‌లు ఇక్కడే ఆడేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి పెద్దపీట

ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల ప్రారంభంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జ్యోతిని వెలిగిస్తున్న డిప్యూటీ సీఎం



బ్యాటింగ్ చేస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప కార్పొరేషన్ డిసెంబర్ 26, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్దపీట వేసి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్‌భాష, నగర మేయర్ కే సురేష్ బాబు సంయుక్తం గా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్రీడా ప్రాధికారత మైదానం (మున్సిపల్ స్టేడియం) నందు ఆడుదాం ఆంధ్ర క్రీడా టోర్నమెంట్ను ఎస్.బి. అంజాద్ భాష, సురేష్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకు రావడానికి వారి ప్రతిభను చూపడానికి ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతోందని అన్నారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 26వ తేదీ నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాలకు ప్రాధాన్యత నిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో చేయడం జరుగుతోందని అన్నారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దేశంలో ఎక్కడా లేనివిధంగా 47 రోజులపాటు సచివాలయ పరిధి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడా సంబరాలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ క్రీడా పోటీలు దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ క్రీడాపోటీలు ఐదు అంశాలలో క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కబ్బడి, ఖోఖోలలో నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ప్రతి క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకొని పాల్గొనడం జరుగుతోందని అన్నారు. కడప నగరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. మేయర్ కే. సురేష్‌బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసుకురావడానికి ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చదువుతోపాటులో కూడా ఉత్సాహం చూపి క్రీడా పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు క్రీడా పోటీలలో ఉన్నత స్థాయి ఎదిగినప్పుడు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయన్నారు. మున్సిపల్ కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. క్రీడాకారులు ఈ క్రీడా పోటీలలో విరివిగా పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని సద్విని యోగం చేసుకోవాలని ఆయన అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకా విష్కరణను, క్రీడల పతాక ఆవిష్కరణను చేశారు. క్రీడా జ్యోతిని వెలిగించారు. తదనంతరం అంజాద్ భాష, సురేష్‌బాబు క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రికెట్ ఆటను బ్యాటింగ్ చేసి, బ్యాట్మింటన్ ఆటలను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, స్థానిక కార్పొరేటర్ సూర్య నారాయణ రావు, ఇతర కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, నాయకులు అఫ్జల్‌ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, వివిధ క్రీడాల అసోసియేషన్ అధ్యక్షులు, కోచులు, క్రీడా కారులు, పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టడానికే బోగస్ పట్టాలు పంపిణీ

## తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజల్ని మభ్యపెట్టడానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భోగస్ పట్టాలు పంపినీ చేసి చాలీచాలని సెంటున్నర భూమి ఇచ్చి చేతులు దుపులుకొంటున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని ఇందిరానగర్, శ్రీనివాస నగర్, అయ్యప్పరెడ్డి కాలనీలలో బాబుషూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులో విలువైన ప్రభుత్వ భూములుపై వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడుతూ కోట్లరూపాయలు కొల్లగొడుతున్నారని రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను గుర్తించి సూచికలు నాటితే వాటిని రాత్రికి రాత్రే తొలగించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. అధికారులను ప్రశ్నిస్తే మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల పేర్లు చెబుతూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. పీలేరు మండలంలో దాదాపు 15వేల పట్టాలు ఇచ్చినట్లు చెబుతున్నారని కానీ ఖాళీ పట్టాలు మాత్రమే ఇస్తున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలకు మాత్రం రెండు, మూడు పట్టాలు కట్టబెడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారన్నారు. నూనె విత్తుల కర్మాగారం కోసం సేకరించిన భూముల్ని అధికారపార్టీ నాయకులు ఇతర మండలాల వైసీపీ సానుభూతి పరులకు లక్షల్లో విక్రయిస్తూ అర్హులైన నిరుపేదలకు కొండల్లో, గుట్టల్లో చూపించి చేతులు దులుపుకుంటున్నారన్నారు. నాలుగున్నరేళ్ల లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు నిరుద్యోగులు, కార్మికులకు పని కల్పించడానికి పరిశ్రమల కోసం కలికిరి, పీలేరు, మండలాల్లో దాదాపు 1100 ఎకరాలు భూములు సేకరించామని వాటిని భోగస్ పట్టాలుగా మార్చి ప్రజలకు పంచుతున్నారని, జగనన్న పేరు మీద ఇచ్చిన ఇళ్ల స్థలాలకు ఇంతవరకు రూప రేఖలు మారింది లేదని, ఒక్కరికి బిల్లులు చెల్లించింది లేదని ఆరోపణలు చేశారు. పీలేరు శివారుల్లో ఆరువందల ఎకరాల భూఆక్రమణలు జరిగినట్లు ప్రభుత్వం అధికారుల ప్రజల దష్టికి తీసుకుపోయామని రాష్ట్రంలోనే సంచలనంగా మారిందని ఆభూములు లబ్దిదారులకు ఇవ్వాలని అన్నామని అక్కడ ఇవ్వకుండా కొండల్లో, గుట్టల్లో అడవుల్లో ఇస్తే ఇళ్ల నిర్మాణం ఎలా చేపడుతామన్నారు. ప్రజలకు ఇల్ల స్థలాలు పట్టాలు ఇవ్వడంతో మేము వ్యతిరేకం కాదని లబ్దిదారులకు ఆరా కొరా భూములిస్తే ఇంటి నిర్మాణం ఎలా చేపడుతారన్నారు. తెదేపా హయాంలో 11లక్షల టిడ్కో ఇళ్లు పూర్తిచేస్తే ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదని, జగన్ ప్రభుత్వంలో ప్రజలు అన్ని రకాలుగా మోస పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా అధికారంలోకి రాగానే లబ్దిదారులకు రెండున్నరసెంట్లు వరకు భూమి కేటాయించి దానికి సంబంధించిన బిల్లులు పూర్తిగా చెల్లిస్తామన్నారు. మాయ మాటలు నమ్మి ఓట్లు వేసే రోజులు పోయాయని ఒక్కఛాన్సుతో రాష్ట్రం అధోగతి పాలు పట్టించారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెదేపా, జనసేన కలిసి పోటీ చేసి విజయదుందుభి మోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన

## – ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త

అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైసీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని దశరథరామిరెడ్డి కల్యాణ మండపంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహానేత వైఎస్ఆర్ మరణం తరువాత వైఎస్.జగన్‌కు అందరూ తోడుగా నిలబడ్డారన్నారు. 1981 నుంచి తమ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన పాలన దేశంలోనే ఆదర్శంగా వుందని కొనియాడారు. సీఎం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాషా, ఆసీఫ్, అలీఖాన్, ఫయాజ్ అహ్మద్, మదన్‌మోహన్‌రెడ్డి, కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, జాకీర్, షబ్బీర్, కొలిమి హారూన్ బాషా, సాదిక్ అలీ, గౌస్, ఖాన్, రియాజ్, రౌనక్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యాం, జీఎం డీ ఇమ్రాన్, జీఎండీ ఇర్షాద్, బీసీ సెల్ విజయ భాస్కర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జేసీఎస్ కన్వీనర్ నిస్సార్, అల్తాఫ్, ఇర్ఫాన్, మురికినాటి వెంకట రామిరెడ్డి, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జానం రవీంద్ర యాదవ్, జయన్న, నాయక్, భాస్కర్, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, నేలపాటి వెంకటేష్, ముదిరాజ్, యువ సేన జిల్లా అధ్యక్షుడు విక్కీ, దేవేంద్ర, చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు అయ్య వారురెడ్డి, హజరత్, ఖాదర్ వలీ, ఆసీఫ్, అలీఖాన్, జావీద్, అమీర్ పాల్గొన్నారు.

# బిసి కులాలకు వైకాపా ప్రభుత్వం పెద్దపీట

## కనకదాస్ జయంతి వేడుకల్లో మంత్రి పెద్దిరెడ్డి



మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

బిసి కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ సమీపంలోని రామ్‌తులసి కళ్యాణ మండపంలో శ్రీభక్త కనకదాస్ 536వ జయంతి వేడుకలు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా అయిన కుప్పంలో ఇటీవలే కనకదాస్ విగ్రహావిష్కరణ చేయడం జరిగిందన్నారు. భక్త కనకదాస్ జయంతిని ప్రతి ఏటా జరుపుకోవాలన్నారు. తిమ్మప్పగా జన్మించి ఆయన భక్తకనకదాస్‌గా మారారన్నారు. కనకదాస్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కురబ కులంలో అంత గొప్ప వ్యక్తి పుట్టడం అదృష్టమన్నారు. భక్త కనకదాస్ విగ్రహ ఏర్పాటు, ఆవిష్కరణకు అన్ని విధాల తోడుగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు బిసిలకు చేసిందేమీ లేదన్నారు. 45సంవత్సరాల నా రాజకీయ జీవితంలో పేదల కోసం ఈ స్థాయిలో పనిచేసిన ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఐదేళ్ళ పాలనలో రెండు సంవత్సరాలు కరోనాతో కూరుకుపోయామని, మూడేళ్ళల్లో ఈ స్థాయిలో అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. మరో ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా జగనన్న ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతారన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య మాట్లాడుతూ కురబలు నీతి నిజాయితీకి మారుపేరన్నారు. వైకాపా ప్రభుత్వానికి కురబలు ఎల్లవేలలా అండగా ఉంటారన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ వైకాపాను ఆదరించా లన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కురబల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాజకీయంగా కూడా కురబలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డికి, రాజ్యసభ సభ్యులకు కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేళా తాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కురబ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సభ విజయవంతం కావడంతో కురబ సంఘం నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా హాజరైన అతిధులుగా కంబళ్ళు, మెమెంటోలతో జబ్బల కుటుంబీకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# జనసేన పార్టీ బలోపేతమే నా లక్ష్యం

## జనసేన పార్టీ నాయకుడు యల్లటూరు శ్రీనివాస రాజు

రాజంపేట,డిసెంబర్ 26,ప్రభాతవార్త:



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. మంగళవారం ఆయన నియోజకవర్గం లోని పలు గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన నందలూరు, ఇసుక పల్లె,దిగువ పల్లె,కుమ్మరపల్లె,నాగిరెడ్డి పల్లె వంటి పలు గ్రామాలలో తిరిగి ఇంటింటా అందరితో కలిసిన అనంతరం,నందలూరు అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యల్లటూరు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్, భారత రాజ్యాంగం నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన మేరకు పని చేస్తారన్నారు. ఈ నెల 29న, నంద లూరులో జనసేన పార్టీ కార్యాలయం, ప్రారంబించి, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటామన్నారు. కార్యాలయం ప్రారంభం ఘనంగా జరుగు తుం దని, ఈ ప్రారంభోత్సవంకు పార్టీ నేతలు, ప్రజలు, కార్యకర్లలు, అభిమానులు హాజరు కావాలని శ్రీనివాసరాజు కోరారు.ఉమ్మడి కడప జిల్లా రాజం పేట నియో జక వర్గం నందలూరు మండల పరిధిలో పాటూరు,నాగిరెడ్డి పల్లె,దిగువ కుమ్మర పల్లె, రాజపల్లె, ఇసుకపల్లి, హారిజన వాడలలో పర్యటించి రాబోవు ఎన్నికలలో జనసేన పార్టీ టీడీపీ కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ నెల 29వ తేదీన నందలూరు మండలంలో అంగరంగ వైభవంగా జనసేన పార్టీ మండల కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, షబ్బీర్, జనసేన నాయ కులు ఆకుల చలపతి,సుబ్బరాజు,శ్రీనివాసరాజు,శంకర్ రాజు, గూడూరు శంక రయ్య, అమృతకవి తిరుపాల్, రాజయ్య, సమ్మెట ఉమామహేష్, కల్లూరి సుబ్బా రాయుడు, ఆకుల వెంకటేష్, జాకిటి రమణ, కృష్ణయ్య, బాబు, మారయ్య, వేణు గోపాల్, గంగయ్య, బొమ్మవరం, శీను, వార్డు మెంబర్ పులి నరసింహా, పొగడతొట్టి మణికంఠ, కప్పల సితీష్,యాగల కృష్ణ పాల్గొన్నారు.

ప్రమాదం అంచున విద్యుత్ వైర్లు ...2లో

రాష్ట్ర స్థాయి రోల్‌ప్లే పోటీలలో క్రీడాలకారుల ప్రతిభ ...2లో

## మరుగున పడుతున్న ప్రాచీణ కళలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 26, ప్రభాతవార్త



నానాటికి మరుగున పడుతున్న ప్రాచీన కళలను వెలుగులోకి తీసుకు రావాలనే ఉద్దేశంతో కడప రెడ్డి సేవా సమితి వారు సంక్రాంతి సంబరాలు గ్రామీణ క్రీడలు, కళలు పేరుతో అధ్యక్షులు నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో శివశివాని స్కూలు ప్రాంగణంలో 3వ రోజు కర్రసాము, టగ్‌ఆఫ్ వార్ నిర్వహించారు. కర్రసాములో 24 మంది, టగ్‌ఆఫ్ వార్‌లో 7 మంది పురుషులు, 8 మంది మహిళలు పాల్గొ న్నారు. విజేతలకు నగదు బహుమతి నిర్వాహకులు అందేశారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మనోహర్, శివారెడ్డి, గణేష్, జయచంద్ర, వెంకటేశ్వర రావు వ్యవహరించారు. డా.కె.రామసుబ్బారెడ్డి వ్యాఖ్యానం అలరించింది. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి, వెంకటరెడ్డి, మదుసూదన్‌రెడ్డి, శివ నారాయణరెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## బీఈడీ కళాశాలలపై విచారణ చేయాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త




వైవీయూ పరిధిలో ఉన్న బీఈడీ కళాశాలలపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వైవీయూ పరిధిలో 30 బీఈడీ కళాశాలలు ఉన్నాయని ఈ విద్యా సంవత్సరం మరో 3 కళాశాలు మంజూరు చేశారని మొత్తం 33 కళాశాలలు కొనసాగుతున్నాయని అందులో ఎక్కువ శాతం కళాశాలలు తరగతులు నిర్వహించకుండా వైవీయూ నిబంధనలు పాటించకుండా కనీస సౌకర్యాలు లేకుండా ఫ్యాకల్టీలు ఏర్పాటు చేయకుండా, ల్యాబ్ సౌకర్యం లేకుండా కొనసాగిస్తూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. వైవీయూ వీసీ చింతా సుధాకర్ విచారణ చేసి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని లేనిపక్షంలో వైవీయూ వద్ద ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు వెంకటేష్, వంశీ పాల్గొన్నారు.

## కారు, స్కూటరు ఢీ ...స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

రామాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారినిలోని రామాపురం మండలం గువ్వలచెరువు బస్టాఫ్ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు-స్కూటరును ఢీకొని స్కూటరిస్టు నాగరాజుకు తీవ్ర గాయాలైనట్లు రామాపురం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు లక్కిరెడ్డిపల్లె మండలం దిన్నెపాడు గ్రామం అడివిలో వడ్డేపల్లికి చెందిన నాగరాజు ఇంటి వద్ద నుంచి గువ్వలచెరువు వైపు స్కూటరులో వెళ్తుండగా పెట్రోలు బంకు సమీపానికి రాగానే వెనక వైపు రాయచోటి వైపు నుంచి కడప వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజుకు ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## వంగవీటి మోహనరంగ 35 వర్ధంతి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో వంగవీటి మోహనరంగ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కాపు సంఘం నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా చెన్నంశెట్టి చలపతి, కొండేటి వెంకటరమణ, మర్రెడ్డి ప్రసాద్, నందాబాల, రమేష్, నాగేంద్ర, మల్లి, నాగేంద్రతో పాటు పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.

## కంచాలను గరిటతో మోగిస్తూ అంగన్‌వాడీల నిరసన

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త



ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు, కార్యదర్శులు సుకుమారి, ప్రభావతి, ఓబులమ్మలు పేర్కొన్నారు. మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె 15వ రోజు గరిటెలతో కంచాలను మోగిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏపీ అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, యూనియన్ నాయకురాలు రుక్మిణి, శారద, వాణి, శిరీష, నాగమణి, రమణమ్మ పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు దేశానికే ఆదర్శం..

కడప కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త



జగన్ ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు దేశానికే ఆదర్శమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కడప నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య అన్నారు. మంగళవారం కడపలో ఆయన మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు ఐదు అంశాలలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. కడప నగరాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ క్రీడలలో క్రీడాకారులు విజయం సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ క్రీడా పోటీలలో విరివిగా పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు.

## సీఎం సారూ! గౌరవ వేతనం పెంచండి.. వాలంటీర్స్



ముద్దనూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి వారికి గత నాలుగు సంవత్సరాలుగా ఐదు వేలు గౌరవవేతనం ఇస్తున్న, అది ఏ విధంగా సరిపోదని కనీసం 18వేల రూపాయలు ఇవ్వాలని, వారికి గౌరవవేతనమే కాకుండా కాం ట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన తీసుకొని ప్రభుత్వం అందించే అన్ని వెసులుబాట్లు కావాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్‌లు చేపడుతున్న సమ్మె లో భాగంగా మంగళవారం ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డికి ముద్దనూరు వాలంటీర్లు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

కడప కార్పొరేషన్, డిసెంబరు 26, ప్రభాతవార్త



రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ చైతల్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2024 క్రిస్టియన్ క్యాలెండరును శాప్ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండరు రోజు వారి దేవుని వాగ్దానంతో ఆశీర్వాదకరంగా ఉన్నాయన్నారు. ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్యాంసన్, విన్సంట్, సుమంత్, కిరణ్, సుధీర్ పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున విద్యుత్ వైర్లు



మైదుకూరు రూరల్,డిసెంబర్ 26,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని పోరుమామిళ్ల రోడ్డు ఒనిపెంట సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ రైతు మోటార్లకు వెళ్లే విద్యుత్ వైర్లు ఊగిసలాడుతూ స్తంభాలు కొన్నిచోట్ల అలాగే ఉండడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదిరెడ్డి పల్లి పొలంలో అరటి,టమోటా వున్న రైతు చేల్లో రైతు గెనెం వెంబడి రాత్రి సమయాల్లో, పగలు కానీ నడుస్తే రైతుకు తగిలెంత ఎత్తులో ఉండడం అవి కూడా ఉయ్యాల ఊగినట్లు ఈ ఫోటోలో ఉన్న విద్యుత్తు వైర్లు మీరు చూడవచ్చు అసలే మంచు కురిసే కాలం ఉదయం తోట దగ్గరికి రైతు వెళ్ళాడు అంటే మంచుకు చెట్లపై నెమ్ము ఉంటుంది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని విద్యుత్ అధికారులు రైతులకు ఎక్కడైతే వ్యవసాయ పొలంలో క్రిందకు ఊగులాడుతూ ఉన్నాయో విద్యుత్ స్తంభాలను విద్యుత్ వైర్లను సరిచేయాలని రైతులు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు.ఏదైనా ప్రమాదం జరగక ముందే అధికారులు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపడితే మంచి ఫలితాలను ఇస్తాయని రైతులు తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించిన చైర్మెన్

మైదుకూరు డిసెంబరు 26, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంను మైదుకూరు మునిసిపల్ చైర్మెన్ మాచునూరు చంద్ర, కమీషనర్ రంగస్వామి మేధా జూనియర్ కళాశాల మైదానంలో మంగ్లవారం ప్రారంభించారు, చైర్మెన్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను ఋజువు చేపుకోవడానికి ఆడుదాం ఆంధ్ర మంచి ప్లాట్ పాం అన్నారు. ఆ కార్యక్రమంలో క్రికెట్,కోకో,వాలీభాల్, కబడీ బ్యాట్మెంటన్,ఈ ఆటలల్లో ఎవరైతే బాగ రానించగలరో వారి టాలెంటును గుర్తించి రాష్ట్రస్థాయి ప్లేయర్ల ద్వారా ట్రైనింగ్ ఇప్పించి జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ఉపయోగపడు తుందన్నారు. అనంతరం క్రీడాకారులకు కిట్లు పంపిణీ చెశారు. కార్యక్రమంలో డి.టి మల్లి ఖార్జున రెడ్డి, పిల్లినాగయ్య, జేష్టాది రవి పోట్లదుర్తి వేంకటేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే పతనం ఖాయం

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి

మైదుకూరు డిసెంబరు 26, ప్రభాతవార్త



అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే జగన్ ప్రభుత్వం పతనం తప్పదని ఎఐటియుసి, సిఐటియు ప్రధాన కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి, బి.మనోహార్ ప్రభు త్వాన్ని హెచ్చరించారు. మైదుకూరులో అంగన్వాడీ వర్కర్లు,హెల్నర్లు చెస్తున్న సమ్మె లో భాగంగా మంగ్లవారం ఖాళీ కంచాలతో, గరిటేలతో చప్పుడు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్బంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నేడు జరిగే చర్చలు సఫలీకృతం అయ్యేలా ప్రభుత్వం వ్యవహరించాలని మెండివైఖరితో కాకుండా వారిపట్ల సానుకూల దృక్పధంతో వ్యవహరించాలని కోరారు. కనీస వేతనం, గ్రాట్యుటి అమలు, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ వంటివి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ సమ్మెకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటి పెంచకపోతే కనీసం ప్రశ్నించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదని దుయ్యపట్టారు. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయకుండా డిమాండ్లు పరిష్కరించాలని అంగన్వాడీల ఆక్రోశా నికి భలికావద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ఎఐటియుసి నియోజక వర్గనాయకులు శ్రీరాములు, శివరాం, సిపియం మండల కార్యదర్శి షరీఫ్, యస్ యఫ్ఐ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, యూనియన్ నాయకురాలు చేన్నమ్మ, శోభ, లక్ష్మి, ధనలక్ష్మి, భారతీ,అనూరాధ, అంజనమ్మ, శ్యామల, సిఐటియు నాయకులు జహంగీర్ బాషా నాయకులు పాల్గోన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు డిసెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో ఉన్న మట్టిలో మాణిక్యాలు వెలికి తీసినట్లుగా క్రీడాకారులను వెలికి తీసి జాతియస్థాయి పోటీలలో పాల్గొ నేలా తీర్చి దిద్దడమే ఆడుదాం ఆంధ్ర ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ అనిబిసెంట్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమాన్ని ఆలయ లాంఛనంగా ప్రారం భించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే క్రీడలను ప్రోత్సహించేలా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రప్రథమం అన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం పెంపొందించు కోవచ్చు అన్నారు. ఓటమిని తట్టుకొని గెలుపు సాధించేంతవరకు పోరాటం చేసే వాడే నిజమైన క్రీడాకారుడని తెలిపారు. గ్రామస్థాయిలో 15, మండల స్థాయిలో 14, నియో జికవర్గ స్థాయిలో 7, జిల్లా స్థాయిలో 6, రాష్ట్ర స్థాయిలో 5రోజులు క్రీడలు నిర్వహిస్తారన్నారు. క్రికెట్, కబడ్డి, కోకో, బ్యాడ్మింటన్, డబుల్ వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహిస్తారు అన్నారు. ఈ పోటీలు 47రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచన వారికి అన్ని స్థాయిలోనూ నగదు, ప్రోత్సాహకాలు ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. అనంతరం మైదానంలో క్రికెట్ ఆడి ఎమ్మెల్యే రాచమల్లు పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, రాష్ట్ర వైసిపి అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త, అత్తపై కేసు నమోదు

కడప క్రైం, డిసెంబరు 26, ప్రభాతవార్త

కడప నగరంలోని టుటౌన్ పోలీసు స్టేషన్‌లో బెల్లంమండివీధికి చెందిన రేష్మా(30) అనే మహిళ తన భర్త షేక్ కరీముల్లాకు రేష్మాకు వివాహమైంది. రేష్మా వివాహ సమయంలో కట్నం కింద 7 తులాలు బంగారు, రూ.1.50లక్షలు నగదు ఇచ్చారు. పాన్‌షాపులో పని చేస్తున్న కరీముల్లా తన భార్యత తన కంటే ఎక్కువ వయసు ఉందని ఆరోపణలను చేస్తూ మరో రూ.2లక్షలు కట్నం తీసుకురావాలని తనను శారీరకంగా, మానసికంగా భర్త, అత్త వేధిస్తున్నట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కడప టుటౌన్ సీఐ తబరేజ్ తెలిపారు.

## నా స్థలాన్ని ఇప్పించి న్యాయం చేయండి

తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేసిన బాధితురాలు దస్తగిరమ్మ

ప్రొద్దుటూరు డిసెంబర్ 26,ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల తహసీల్దార్ తనకు మంజూరు చేసిన స్థలాన్ని కబ్జాదారుల నుండి రక్షించి తనకు న్యాయం చేయాల్సిందిగా ప్రొద్దుటూరు తహసీల్దార్ నజీర్ ఆహ్మద్‌కు బాధితురాలు దస్తగిరమ్మ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా బాధితురాలు దస్తగిరమ్మ ఫ్లకార్డులతో బైఠాయించారు. ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా ప్రభుత్వం అందించే ఇళ్లను సైతం దోచుకొని దౌర్జన్యాలకు దిగుతున్నారని అధికార పార్టీకి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుల మంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సుధాకర్ మాదిగ తెలిపారు. ఇందిరమ్మ కాలనీలో గతంలో దస్తగిరమ్మ, హసీనా అనే వారికి స్థలాలు కేటాయించారని అయితే ఆ స్థలంలో జెండా చెట్టు దర్గాకు కేటాయించవలసిందిగా అక్కడి ముస్లిం, దూదేకుల వారు కోరడంతో తహసీల్దార్ ఇరువురికి వేరే చోట్ల స్థలం కేటాయించారని తెలిపారు. అక్కడికి రానీయ కుండా కొందరు చంపుతా మంటూ బెదిరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిత్రం సమర్పించామని వివరించారు. కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పీఎస్ నాయకులు కొండయ్య, రాజేశ్వరి, పెద్దరాజు, మద్దిలేటమ్మ పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించిన దేవనాథరెడ్డి

చిన్నమండెం, డిసెంబర్ 26(ప్రభాతవార్త):



చిన్నమండెం మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి, ఎంపీడీఓ దివ్య, తహసీల్దార్ శ్రీరాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవనాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో యంత్రాంగం అంతా సమిష్టిగా పనిచేసే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేద్దామన్నారు. మండలంలో 11 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలు వాలీబాల్, ఖోఖో, క్రికెట్, కబడ్డీ, షటిల్ తదితర 5 అంశాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, సర్పంచ్ ముసల్‌రెడ్డి, ఎంపీటీసీలు ఏజాస్‌ఆలీఖాన్, రమేష్, శ్రీరాములు, వైసీపీ నాయకులు శివారెడ్డి, యహియాఖాన్, సలీం, అజ్జు, సుధాకర్, భాస్కర్, వెంకీ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం అలుపెరగని పోరాటం

– భారతీయ అంబేద్కర్ సేన ముత్యాల మోహన్

గాలివీడు, డిసెంబర్ 26(ప్రభాతవార్త):



అంబేద్కర్ ఆశయాల కోసం భారతీయ అంబేద్కర్ సేన అలుపెరగని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి కెవి రమణ, అన్నమయ్య జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ సేన సభ్యులతో కలిసి వారు గాలివీడులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద కొండేళ్ల ప్రస్థానంలో బాస్(భారతీయ అంబేద్కర్ సేన) సంస్థ చేపట్టిన పోరా టాలను, సాధించిన ఫలితాలను ప్రస్తావించారు. అంతేకాక సంస్థ పోరాడి సాధిం చిన ఉచిత గృహ విద్యుత్ పథకం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని లక్షలాది ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు లబ్ది పొందుతున్నాయన్నారు. విదా ర్యర్థులు మెస్ ఛార్జీల పెంపు, సబ్‌ప్లాన్ చట్టం, ఎస్ఎస్ఎఫ్‌డీసీ పునరుద్ధరణ, పేదలకు భూములు, ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, ఉపాధి పారిశ్రామిక రుణాలు, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇప్పించడం కోసం బాస్ అనేక పోరాటాలు చేసిందని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో గాలివీడు మండల ఇన్‌చార్జ్ కన్వీనర్ చిన్న, అంజనప్ప, వెంకటేష్, అనిల్, అంజి, సూరి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త



ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడంతో పాటు నోటిఫికేషన్ ప్రకారం వేతనాలు అందజేయాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర పెడరేషన్ కన్వీనర్ తులసిరాం డిపో అకౌంటెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు, రవాణా సంస్థ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం స్కిల్డ్ వర్కర్లకు 16,458లు, సెమిస్కిల్డ్ వర్కర్లకు 13,415లు, అన్ స్కిల్డ్ వర్కర్స్‌కు 11,356లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 12,385లు చెల్లించాలని ఆదేశాలు ఉన్నా అందుకు తగ్గ చర్యలు చేపట్టడం లేదన్నారు. అద్దె బసు డ్రైవర్లకు, ఆర్టీసీ బస్సులో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ వారంతపు సెలవులు పబ్లిక్ హాలిడేస్ వర్తింప చేయాలన్నారు. స్థానిక డిపోలో కాంట్రాక్టర్లు కార్మికుల బ్యాంకు పాసు పుస్తకాలను, ఏటీఎంలను వారి వద్దే ఉంచుకుని అరకొర వేతనాలను కార్మికుల చేతికి ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ విషయంలపై సంబంధిత డిపో అధికారులు కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి భాస్కర్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## పసుపుమయంగా మారిన రహదారి



బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త

యువనేత రితేష్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర మంగళవారం 20వ రోజు గోపవరం మండలం మీదుగా సాగింది. శ్రీనివాసపురం నుంచి ప్రారంభమైన యాత్ర బుచ్చనపల్లె వరకు నిర్వహించారు. మధ్యలో గోపవరం, చిన్న గోపవరం , సంగసముద్రం, బేతాయపల్లె, బెడుసుపల్లె, చెన్నవరం, రాచాయపేట, వడ్డె అగ్రహారం, పోలిరెడ్డిపేట, సంద్రపల్లి, వరికుంట్ల రహదారుల వెంట పాదయాత్ర అంతా పసుపుమయంగా మారింది. గోపవరం మండలంలోని నాయకులు , కార్యకర్తలు పసుపు జెండాలతో అడుగడుగునా రితేష్‌కు స్వాగతం పలకడంతో మండల మంతా పసుపుమయంగా మారింది. ఎక్కడచూసినా ప్రజలు రితేష్‌కు నీరాజనాలు పలుకుతూ స్వాగతం పలికారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ రితేష్ పాదయాత్ర వెంట వందలాదిమంది కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోపవరం మండలంలోని సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు విన్నవించారు. గతంలో ఈ ప్రాంతంలో మునక ప్రాంతం కింద ఉన్న ప్రజలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఇంత వరకు మునక ప్రాంతం కింద ఉద్యోగాలు రాక బాధితులు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించేలా కృషిచేయాలని గోపవరం మండల నాయకులు విన్నవించారు. రితేష్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు ఖచ్చి తంగా పరిష్కరించేందుకు తనవంతు సాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. వారివెంట రోశన్న, కాంట్రాక్టర్ ప్రసాద్‌రెడ్డి, వెంగళరెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమెమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి- భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను మహిళలతో కలిసి పంచిపెట్టారు.

## రాష్ట్ర స్థాయి రోల్ ప్లే పోటీలలో క్రీడాకారుల ప్రతిభ

– అభినందించిన ఎంఈవో

సంబేపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి రోల్ ప్లే పోటీలలో ప్రతిభ చూపిన మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులను ఎంఈవో-2 శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర మంగళవారం అభినందించారు. ఎన్‌సీఈఆర్టీ, ఎస్‌సీఈఆర్టీ సంయుక్తంగా నిర్వహించిన పాపులేషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు 2023-24లో భాగంగా రాష్ట్ర స్థాయి పోటీకి మోట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు గిరీష, యశ్వంత్, ఖాదర్‌బాషా, నందిని 8వ తరగతి చదువు తున్న హర్షితలు ఎంపికయ్యారు. వీరు ఈనెల 22న హిల్ ప్యారడైజ్, అగిరిపల్లి ఏలూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి రోల్ ప్లే పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో 4వ స్థానం నలిచి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యా ర్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. గైడ్ టీచర్ పద్మావతిని ప్రశంసించి విద్యార్థులను అభినందించారు.

## అగ్రహారంలో మహిళ దారుణ హత్య

ఓబులవారిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లె మండలం రైల్వేకోడూరు మండల సరిహద్దు అనంతరాజుపేట పంచాయతీకి చెందిన అగ్రహారం అనంత రాజు పేట పంచాయతీకి చెందిన అగ్రహారం ప్రాంతంలో శిల్ప(35) అనే మహిళ హత్యకు గురైనట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ఆరు నెలల క్రితం బాషా అనే వ్యక్తి అగ్రహారంలో మృతురాలితో సహజీవనం సాగించే వాడు. ఒక్కసారిగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో శిల్ప మృతి చెంది ఉండడంతో క్రికెట్ ఆడే పిల్లలు గ్రామంలో తెలిపారు. రైల్వేకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. హత్యకు గల కారణాలు మహిళ ఎడమ జాతిలో కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా

ఓబులవారిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త



మండలంలోని మంగంపేట ఏపీ ఆర్ఎస్ స్కూలు క్రీడా మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా ఉత్సవాలను క్రీడల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎమ్మార్వో చిత్తూరు జిల్లా జీసీఎస్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మంతటా క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించడం శుభ పరిణామ మన్నారు. ఈ క్రీడలతో విద్యార్థులు, క్రీడాకారులు మానసికోల్లాసం పొందడంతో పాటు తమ ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఏఎన్ఎంలు, క్రీడా స్ఫూర్తి ఉన్న యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎంలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

నందలూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త




నందలూరు మండల తహశిల్దారు వైఎస్ సత్యానందం ఆధ్వర్యంలో నాగిరెడ్డి పల్లె మేజర్ పంచాయతి పరిధిలో ఉన్న సచివాలయాల నందు ప్రజలకు ఇవిఎం (ఓటరు మిషన్)ల పని తీరు, ఓటరు తన ఓటు ఎలా వినియోగించుకోవాలనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేసే వ్యక్తి ఎవరికి వేసేది ఈ మిషన్ తెలుపుతుందని ఆయన తెలిపారు. మీరు వేసే ఓటు స్క్రీన్‌పైన కనబడుతుందని, ఎక్కడ అవకతవకలు జరగవని ఆయన ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు ఓటు వేసి మిషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు మోహన్‌కృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుశీల్‌కుమార్, విఆర్ఒలు, ప్రజలు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఎంపిపి

నందలూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 15 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు మానసిక ఒత్తిడి జయించేందుకు క్రీడలు ద్వారా ఉత్తేజాన్ని నింపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని మండల పరిషత్ అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బిసి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలు అవసరమని అన్నారు. ఈ పోటీల్లో మన మండలం రాష్ట్రస్థాయిలో గెలవాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఎంపిడిఒ సౌభాగ్యం, ఇఒపిఆర్‌డి సతీష్, బిసి బాలికల స్కూల్ పిఇటి సునీత, పలు పాఠశాలల పిఇటి క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమర్‌నాథ్‌రెడ్డిని సన్మానించిన అంజాద్‌బాషా

రాజంపేట అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త



తిరుమల పాదయాత్ర ముగించుకుని మంగళవారం ఒంటి మిట్ట కోదండ రాముని వద్దకు పాదయాత్ర చేపట్టిన జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా సన్మానించారు. కొద్ది సేపు అమర్‌నాథ్‌రెడ్డితో కలిసి డిప్యూటి సిఎం పాదయాత్రలో పాల్గొన్నారు. డిప్యూటి సిఎంతో పాటు కడప మేయర్ కె.సురేష్‌బాబు, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీని వాసులరెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డైరెక్టర్ ఇరగంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఒంటిమిట్ట మండలంలో అమర్‌నాథ్‌రెడ్డి వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం జడ్‌పి ఛైర్మన్ కోదండరామునికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకున్నారు. మొక్కు తీర్చుకున్న అనంతరం కోదండ రాముని అమర్‌నాథ్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన పురోాతులు వీణారాఘవాచార్యులు అమర్‌నాథ్‌రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.

## 15వ రోజుకు చేరిన అంగన్వాడీల ఆందోళన

రాజంపేట డిసెంబర్ 26, ప్రభాతవార్త

వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి టీచర్‌లు చేపట్టిన ఆందోళన మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి అంగన్వాడి టీచర్‌లు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్‌లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టాలి

– సీఐ సురేష్‌కుమార్

కలికిరి, డిసెంబరు 26, ప్రభాతవార్త:



కలికిరి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచాలని వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలికిరి పీఎస్‌లో సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పోలీసులు తమ విధి నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో ఎక్కడా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించేలా ప్రజలను చైతన్యపరచాలని పోలీసులను ఆదేశించారు. మండలంలో పేకాట, కోడిపందేలు జరగకుండా చూడాలని పోలీసులను సీఐ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్.కె.రహీముల్లా, హెడ్‌కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, మనోహర్, మదనమోహన్‌రెడ్డి, రఫీ, పోలీసు పాల్గొన్నారు.

## కలికిరి మండలంలో అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర

కలికిరి, డిసెంబరు 26, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు మంగళవారం కలికిరి మండలంలోని గుట్టపాలెం, మేడికుర్తి, మహల్, సచివాలయం–3లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడలను ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, తహసీల్దారు భాగ్యలత, ఎస్సై ఎస్కే రహీముల్లా, ఎంపీడీవో గంగయ్యలు ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిభా వంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో ఆడుదాం ఆంధ్రాకు విశేష స్పందన

తంబళ్లపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో మంగళవారం ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని తంబళ్లపల్లెలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, కన్నెమడుగులో స్పెషల్ ఆఫీసర్ సందప్పలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో పాటు మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారులు ప్రతిభ గుర్తించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. సచివాలయ పరిధిలోని పాఠశాలల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంఈఓలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీటీసీలు మహేష్, అప్పిరెడ్డి, సరోజమ్మ, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, కార్యదర్శులు నరసింహులు, సోమశేఖర్, ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు రేషన్ ట్రక్కు నిర్వాహకుల ఫిర్యాదు

తంబళ్లపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ఇంటింటికి రేషన్ సరుకులు సరఫరా చేసే రేషన్ ట్రక్కు నిర్వాహకులు తమ సమస్యల పరిష్కారంపై మంగళవారం తహసీల్దారు శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ధరలు పెరిగినందున వాహనాలకు చెల్లించే పెట్రోలు అలవెన్సు పెంచాలని, హెల్పర్‌కు ఇచ్చే అయిదు వేలు పెంచాలని, ఒరెండు మార్లు వేలిముద్రలు వేసే పద్ధతి మార్చాలని పెరిగిన నిత్యావసర సరుకుల దృష్ట్యా ట్రక్కు నిర్వాహకుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ ట్రక్కు నిర్వాహకులు బాలాజీ, రాజశేఖర్ నాయుడు, ఉదయ్‌కుమార్‌రెడ్డి, కుమార్, రమేష్ నాయక్, బావాజీ, గంగాధర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

– మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

బి.కొత్తకోట, డిసెంబరు 26, ప్రభాతవార్త:



మాతా శిశు సంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్న అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడం ఈ ప్రభుత్వానికి పట్టదా అని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ విమర్శించారు. మంగళవారం బి.కొత్తకోట ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలకు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్‌తాజ్‌లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి నిర్వహించడానికి చేస్తున్న ప్రయత్నం సిగ్గుమాలినదని అభివర్ణించారు. ఈ అవినీతి, అరాచక, దౌర్జన్యాల వైకాపా పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరింటికుమార్, మాజీ ఉపసర్పంచ్ షమీవుల్లా, మైనార్టీ కార్యదర్శి ఎండీ మస్తాన్, బీరంగి ఆనంద్, గట్టు వెంకట నారాయణ, మహబూబ్ బాషా, బండి రమణ, జల్లా రామప్ప, రామిరెడ్డి, నరసింహులు, మనోహర్ నాయుడు, జగదీష్, జనసేన నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే గ్రామ స్వరాజ్యం



జమ్మలమడుగు, డిసెంబరు 26, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం దిగువకల్వటాల గ్రామంలో మంగళవారం జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెదేపాతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో సర్పంచ్‌లు కేవలం పదవులకే పరిమితమయ్యారని గ్రామాభివృద్ధికి ఉపయోగపడడం లేదన్నారు. అలాగే ఎస్‌ఆర్‌బీసీ అసంపూర్తి పనుల గురించి సీఎంను అడిగే ధైర్యం ఈ ఎమ్మెల్యేలకు లేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నన్ను గెలిపించండి మీ గ్రామాభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, శివనాథ్‌రెడ్డి, కడప పార్లమెంటు అధ్యక్షులు లింగారెడ్డి, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, దేవగుడి యూత్ రాయల్ కిరణ్, చక్రపాణిరెడ్డి, మాధవిరెడ్డి, రాధారెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి, మహేష్, బాబాపీర్, బాలుడు, వెంకట సుబ్బయ్య, తలారి నాయుడు, హుసేన్ సాహెబ్, దస్తగిరి, సుదర్శన్, సంగీతరావు, ఏకో శివ, చెన్నయ్య, హాజీవల్లీ, దాడియం రవీంద్రారెడ్డి, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

ఆడుదాం ఆంధ్రాలో ఛైర్‌పర్సన్

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



క్రీడలతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం జిఆర్‌టిస్కూల్ హాకీ మైదానంలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. వారం రోజులు పాటు జరిగే ఈ క్రీడల్లో గెలుపొందేందుకు క్రీడాకారులు కృషి చేయాలన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో మదనపల్లె క్రీడాకారులు గెలిపొంది పేరు తీసుకురావాలన్నారు. అనంతరం వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాంలు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రివైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, ఈశ్వర్‌నాయక్, రాజేష్, నాయకులు ఇర్ఫాన్, గుండ్లూరు రఫి, బాలగంగాధర్‌రెడ్డి,సచివాలయ ఉద్యోగులు, పిఈటిలు పాల్గొన్నారు.

## ఆలయ ఛైర్మెన్‌పై చర్యలు తీసుకోండి

జిల్లా కలెక్టర్‌కు విన్నపం

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



బాల అయ్యప్పస్వామి దేవాలయ ఛైర్మెన్ రెడ్డప్పరెడ్డిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషాకు బహుజన యువసేన నాయకులు పునిత్ విన్నవించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఛైర్మెన్ అవకతవకలపై లిఖితపూర్వకంగా విన్నవించనట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ఛైర్మెన్ రెడ్డప్ప రెడ్డి చేసిన అవకతవకలు, అక్రమాలపై వారికి వివరించడం జరిగిందన్నారు. ఛైర్మెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌కుమార్, సెట్టిపల్లె సుధాకర్, నవీన్, పూర్ణ, నంది, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యూటిఎఫ్ ఆధ్వర్యంలో దీక్ష

మదనపల్లెక్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మదనపల్లె డివిజన్ స్థాయి యూటిఎఫ్ ఆధ్వర్యంలో నేడు బుధవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిరసన దీక్ష చేపట్టనున్నట్లు జిల్లా నాయకులు తెలిపారు. ఈ నిరసన దీక్షను మద్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పాత తాలూకా కేంద్రం వద్ద ఉంటుందన్నారు.అన్ని మండలాల యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఖాయం

రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమని జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు స్పష్టం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులతో కలసి ఉమ్మడిగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సంఓఏమ పథకాలు అమలు చేస్తామని కరపత్రాలు పంపిణీ చేశారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మండల టిడిపి నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్, అశోక్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, చంద్రప్ప, నియోజకవర్గం జనసేన పార్టీ స్టూడెట్ వింగ్ ఉపాధ్యక్షులు సోను, ధరణి రాయల్, లక్ష్మీపతి, తొక్కల శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌వోపల్లెలో ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా

పెద్దమండ్యం డిసెంబర్ 26 ప్రభాతవార్త



నేటినుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున ఆడుదాంఆంధ్రా కార్యక్రమంలో మండలంలోని ఎన్‌వోపల్లె పంచాయితీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సింగల్‌విండో అధ్యక్షుడు కలిచెర్ల సుధాకర్‌రెడి, స్పెషల్ ఆఫీసర్, జడ్పీటీసిపీరమ్మ, ఎంపిపిపూర్ణ చంద్రిక ఎంపిడివోశ్రీధర్‌లు పాల్గొన్నారు. విద్యార్థులకు క్రికెట్‌సామాగ్రిని అందించి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలవలన ఆరోగ్యంతో పాటివ్యాయయమం లభిస్తుందన్నారు. అంతర్జాతీయ్యఆట అయినక్రికెట్‌లో మండలస్థాయినుండి, జిల్లా స్థాయికి, రాష్ట్రస్థాయికి, జాతీయ్యస్థాయికి ఎదగాలని కోరారు. గ్రామానికిమంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార య్రకమంలో విద్యార్థులుకార్యదర్శి, సచివాలయుద్యోగులు, సర్పంచ్‌పద్మావతీతిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రతిభను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా'



చాపాడు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:

యువత ప్రతిభను వెలికితీసి వారికి ఉజ్వల భవిశ్యత్తును అందించడమే ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశం అని మండల అధ్యక్షులు టి.లక్షుమయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడులు తెలిపారు. మండల పరిధిలోని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా అన్నవరంలో జరిగిన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్ధి నిర్భయంగా శక్తివంచన లేకుండా మండలానికి మంచిపేరు తేవాలని కోరారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయకన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎంఎన్‌ఓ రామానుజులు మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో ఎంఎన్‌ఓగా పనిచేస్తున్న రామాంజులు మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. వాల్మీకిపురానికి చెందిన రామాంజులు జిల్లా ఆసుపత్రిలో ఎంఎన్‌ఓగా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే విధులకు హాజరనైన రామాంజులు చాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రి అత్యవసర విభాగంలో కుప్పకూలాడు. దీంతో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. దీంతో డాక్టర్లు సంతాపం వ్యక్తం చేశారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మానసిక ఉల్లాసం ఆడుడాం ఆంధ్రా లక్ష్యం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం కలిగి ఉండి తద్వారా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మదనపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి మురళి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జడ్పి ఉన్నత పాటశాలలో ఆడుదాం ఆంధ్రకార్యక్రమాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలన్నారు. నేటినుంచి వచ్చేనెల 9వరకు సచివాలయ స్థాయిలో జనవరి 10నుంచి 23వరకు మండల స్థాయిలో జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, మండల విద్యాశాఖాధికారులు, రాజగోపాల్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారెడ్డి, వ్యాయామనన ఉపాధ్యాయులు విద్యార్థులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించిన అధికారులు

రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



ఆడుదాం ఆంధ్రాలో భాగంగా దిన్నిపల్లె ప్రభుత్వ ఆదర్శపాఠశాల మైదానంలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్రికెట్, వాలీబాల్ పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 47రోజులు పాటు ఊరూరా పండగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలు సచివాలయం స్థాయి నుంచి ఒలింపిక్ స్థాయి వరకు క్రీడాకారులను తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, కొండూరు క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి,సర్పంచ్ రెడ్డమ్మ, తిమ్మయ్య, రవి, రెడ్డప్పనాయుడు, ప్రకాష్, ఎంపిడిఓ నారాయణస్వామి, తహశీల్దార్ దైవరాజన్, పీడి చంద్ర, పార్థ, దిలీప్, ఇందిర, మంజుల, గాయత్రి, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ–2 ఆంజినేయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాలంటీర్‌ను వేదించిన వ్యక్తిపై కేసు నమోదు

రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం చెంబకూరుకు చెందిన ఓ మహిళా వాలంటీరిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆవుల పల్లెపంచాయితీ నల్లరాజుపల్లెకు చెందిన శ్రీనాథ్ వాలంటీరిని వెంబడించి వేదిస్తుండేవాడని అతనిని వారించినా ఫలితం లేకపోవడంతో అతనిపై ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి

రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :



మండలంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం మదనపల్లె డిఎస్‌పి కేవప్ప తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ చంద్రశేఖర్‌ను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరిహద్దుల్లోని చెక్‌పోస్టు వద్ద నిఘాను పెంచాలని డిఎస్‌పి ఎస్ఐకి సూచించారు. సిఐ శివాంజనేయులు, ఎస్ఐలు ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రాకు విశేషస్పందన



ములకలచెరువు, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

ములకలచెరువు మండలంలో మంగళవారం ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారులు నుండి వివేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ములకలచెరువులో ఎస్ఐ గాయత్రి, ఎంపిపి సాయిలీల, మండల వైకాపా కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచ్ రెహమ్మత్‌బీ, మాజీ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఎంపిడిఓ పోలప్పలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో పాటు మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారులు ప్రతిభ గుర్తించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృడత్వం, ఐక్యతా బావం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా మండల సచివాలయాలు పరిధిలోని పాఠశాలల్లో క్రికెట్, కబ్బడి, వాలీబాల్, టెన్నిస్, కోకో పోటీలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఉత్తేజపరిచారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు : జడ్పిటిసి జ్యోతి



రామసముద్రం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని జడ్పిటిసి బైసాని జ్యోతి అన్నారు. మంగళవారం కురబలకోట హైస్కూల్‌లో ఆడు దాం ఆంధ్రా పోటీలలో ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి, ఉల్లాసానికి జగనన్న ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పోటీలను గ్రామస్థాయినుంచి నిర్వహించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొని తమ సృజనాత్మకతను వెలికితీసేందేకు దోహదపడుతాయని తెలిపారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో కబాడి, కోకో, క్రికెట్, వాలీబాల్, పుట్‌బాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతోందని ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్ తెలిపా రు. గ్రామస్థాయిలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులు మండల, నియోజ కవర్గ, జిల్లా స్థాయిల్లో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మండలంలో 219 టీమ్‌లు ఈ క్రీడల్లో తలపడుతు న్నట్లు ఆయన తెలపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చంద్రానాయక్, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, సర్పంచ్‌లు సుక్కాసుజాత, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సిబ్బంది, పిఈటిలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం

కేవి.పల్లె, డిసెంబరు 26 ప్రభాతవార్తః



గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభించారు. కేవి.పల్లె ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి అధికారులు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చడానికి క్రీడాకారులు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపిక కావాలన్నారు. అనంతరం వాలీబాల్, కోకో, క్రీడలను ప్రారంభించారు.కార్యక్రమంలో స్పెషలాపీసర్ విశ్వనాద్, తహశీల్దారు నరసింహులు, ఎంఈఓ రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పీటీసీ గజ్జల శ్రుతి శీనురెడ్డి, వైకాపా నాయకులు యర్రమరెడ్డి, శ్రీనివాసులు, కన్వీనర్ సతీష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిగ్బతుల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో పాల్గొన్న ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమంఠం, డిసెంబరు 26 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తెలుగుగంగ కాలనీలో మైదానంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వారి కుమారుడు నాగిరెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంతో పేద విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల యువత, విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సర్పంచ్‌లు వైసీపీ నాయకులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి వేడుకలు

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వినాయక స్వామి గుడిదగ్గర బలిజ కాప్‌రాక్స్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా 35వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా పలువురు బలిజ సంఘ పెద్దలు మాట్లాడుతూ మోహన్‌రంగా తన జీవితాన్ని పేదలకోసమే అంకితం చేశారని, ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. అలాగే మహానటి సావిత్రి 43వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ కాప్ రాక్స్ పెద్దలు పందుగాయల వెంకటరమణయ్య రాయల్, నానబాల వెంకటేశ్వర్లు రాయల్, నల్లబెల్ల వెంగయ్య రాయల్, పందుగాయల శ్రీనివాసులు రాయల్, తుడిమెళ్ల సురేష్ రాయల్ , దాసారెడ్డి సాయి కుమార్ రాయల్, గాజుల వంశీరాయల్, గోగు రామయ్య, రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ దేవాలయాల దర్శనం

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః

ప్రముఖ పుణ్యక్షేత్రాలైన పుట్టపర్తి, పావుగడ, ఘాటిసుబ్రమణ్యం, లేపాక్షి, కదిరి నరసింహస్వామి, కైవారం , బాగేపల్లి, పెనుకొండ, పావుగడలో నిద్రలేచి శనీశ్వరుని దర్శించుకునే సౌలభ్యంతో రెండు రోజులు యాత్రను ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీవారు నిర్వహిస్తున్నారు. కావున ప్రజలు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని డిపోమేనేజరు బండ్ల కుమార్ కోరారు. 29వతేదీ శుక్రవారం ఉదయం 5గంటలకు బస్సు బయలుదేరి 30వతేదీ రాత్రికి పీలేరుకు చేరుకుంటుంది. టిక్కెట్టు ధర రూ.1250లు సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు 9959225681, 7382878751 తెలిపారు.

## పీలేరులో ఇంటి పట్టాల రగడ

తహశీల్దారు కార్యాలయం ఎదుట ఇళ్ల పట్టాల కోసం పడిగాపులు

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః



మండలంలోని పీలేరు పట్టణ ప్రజలకు ఏపీఐఐసీ లేఅవుట్‌లో నాలుగు విడతలుగా వైకాపా ఎంపీ, ఎమ్మెల్యేలు దాదాపు 15వేలు ఇంటి పట్టాలు ఇస్తామంటూ 8 నెలల క్రితం వేసిన 3వ లేఅవుట్‌లో నాలుగు వందల మందికి లాటరీ ద్వారా నెంబర్లు ఇచ్చారని పట్టాలు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. పట్టానెంబరు స్లిప్ ఇచ్చి 8 నెలలుగడుస్తున్నా ఇప్పటి వరకు అతీగతీ లేదని మహిళలు తహశీల్దారు కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. నాలుగో లేఅవుట్‌లో ఆదివారం లాటరీ ద్వారా వేసిన వాళ్లకు సోమవారం పట్టాలు పంపినీ చేశారు. పట్టాలు ఎక్కడ నుంచి వచ్చాయని వాపోయారు. ఒక్కరోజులో వేల పట్టాలు ఎలా వచ్చాయి అంటూ తహశీల్దారు కార్యాలయంలో ఎదురుగా పెద్ద ఎత్తున చేరుకున్నారు. నెలల తరబడి తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఇస్తామంటూ కాలం గడపుతున్నారని అధికారులపై మహిళలు మండిపడ్డారు.

## ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి

కలకడ, డిసెంబరు 26 ప్రభాతవార్తః



ప్రతి విద్యార్థి క్రీడానైపుణ్యాన్ని పెంచుకోవాలని దేశం ప్రపంచ స్థాయిలో కీర్తిని సాధించాలని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ , ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఉన్న విద్యార్థులలో నైపుణ్యం వెలుగుతీయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సచివాలయ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం క్రీడాసామగ్రిని అందజేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో నగదు బహుమతులు అందిస్తామన్నారు. ప్రతి విద్యార్థి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆల్‌దిబెస్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి, కమలాకర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, షావత్‌అలీ, సద్దాం, ఎంఈఓ మునీంద్రనాయక్, ప్రదీప్, రామచంద్ర, లతీఫ్‌ఖాన్, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సామాజిక తనిఖీ బృందం అడిట్ నిర్వహణ

కేవి.పల్లె, డిసెంబరు 26 ప్రభాతవార్తః

2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులకు 27వ తేదీ నుంచి సామాజిక తనిఖీ బందం ఆడిట్ చేయడానికి వస్తున్నారని ఎంపీడీఓ తెలిపారు. ఈఆర్థిక సంవత్సరంలో కూలీలకు రూ.4కోట్ల 16లక్షలు మరియు సామగ్రి రూపంలో రూ.కోటి 71లక్షలు ఖర్చు చేయడం జరిగింది. మొత్తం రూ.5కోట్ల 90లక్షలు ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయడం జరిగింది. మండలంలోని అన్ని పంచాయతీలలో క్షేత్ర పరిశీలన చేసి రిపోర్టులను బహిరంగ సమావేశంలో తెలియజేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

## జయచంద్రారెడ్డిరాకతో టిడిపిలో నూతన ఉత్సాహం

పెద్దమండ్యం డిసెంబర్ 26 ప్రభాతవార్త

టిడిపిలోకి ప్రముఖపారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి చేరడంతో టిడిపి నాయకుల్లో నూతనుత్సాహం రెటింపైందని మాజీమండలటిడిపి అద్యక్షుడు శిద్ధవరం ప్రసాద్ అన్నారు. ఇన్నిరోజులుగా సరైననాయకుడు లేకదిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో యచంద్రారెడ్డిరాక టిడిపినాయకులకు వరంగా మారిందన్నారు. దీంతో గతంలోకోల్పోయిన పూర్వవైభవంకంటే రెట్టింపుగా టిడిపి విజయానికి కృషిచేస్తామని తెలిపారు. మండలంలోని టిడిపినాయకులు కార్యకర్తలతో జయచంద్రారెడ్డిఅన్నగారినికలసి కార్యచరణరూపొందిస్తామన్నారు.

## బ్రహ్మంగారి ఆలయంలో అన్నదాన సత్రం ప్రారంభించిన ఎంపీ

బ్రహ్మంగారిమంఠం, డిసెంబరు 26 ప్రభాతవార్త :



జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం వద్ద వంక సుందరీకరణ, గోకులం నిర్మాణం, కళ్యాణకట్ట నిర్మాణం, గ్యార్మెంటరీ, ఐమార్క్ లైటింగ్, కనుమ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం కాంపౌండ్ వాల్ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్, ముఖ ద్వారం వంటశాల నిర్మాణాలను ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డిలు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పూర్వపు మఠాధిపతికుమారులైన వెంకటాద్రి స్వామి , దత్తాత్రేయ స్వామి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఇంకా ఆలయంలో కొన్ని పనులను చేపట్టాల్సి ఉందని, వాటిని కూడా త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఎంపీపీ వీర నారాయణరెడ్డి, జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మైదుకూరు, సర్కారు బ్యాంక్ చైర్మన్లు తిరుమల నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామయ్య, శివారెడ్డి , వైసీపీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు

వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :



పట్టణ పరిసర ప్రాంతాలలోని యువతను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని వైసీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి , అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతోమంది ప్రతిభ ఉన్న క్రీడాకారులను ఎంపిక చేసి వారిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను యువత , క్రీడాకారులను సద్వినియోగం చేసుకోవాలని ఏ క్రీడలలో ప్రతిభ కనపరుస్తారో ఆ క్రీడల పట్ల వారికున్న ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఉత్తేజపరిచి ముందుకు తీసుకెళ్లేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సగర కార్పోరేషన్ చైర్మన్ రమణమ్మ, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బంగారు శీనయ్య, ఏపీ సివిల్ సప్లయిస్ డైరెక్టర్ సుందర రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రిష్ణారెడ్డి, వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, సింగసాని రాజేష్, అనిల్‌కుమార్, చెన్న క్రిష్ణారెడ్డి, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో యువత సత్తా చాటాలి

– మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

రామాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ఆడుదాం ఆంధ్రాలో యువత సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని సుద్దమల్ల నల్లగుట్ట పల్లె పంచాయతీల్లో ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమంలో పాల్గొని యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలన్నారు. సీఎం జగన్ క్రీడల్లో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అరవింద్ కిశోర్, ఎంపీడీవో హైదర్‌వల్లీ, మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ భూషణ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, నాగవంశిరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత యువతకు ఆడుదాం ఆంధ్ర

– ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత యువతకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఓ వరం లాంటిదని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులు యువతతో కలిసి నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్‌తో కలిసి ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన కబడ్డీ, బాలీబాల్, ఖోఖో, షటిల్, క్రికెట్ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమంసింహారెడ్డి, సర్పంచ్ రమణయ్య, ఎంపీటీసీలు దస్తగిరి, శంకర్ నాయుడు, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు రమేష్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, వైసీపీ నాయకులు రవి ఆచారి, తోటంశెట్టి వరుణ్‌కుమార్, లక్ష్మిరెడ్డి, చాన్‌బాషా, వేద పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, డిసెంబరు 26 ప్రభాతవార్తః



అభివృద్ధిని చూసి ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని చిత్తూరు మార్గంలోని మోడల్‌కాలనీ, ఐసీరెడ్డి బంగ్లాతదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. ప్రతి గడపలోను సంక్షేమ పథకం ద్వారా లబ్ది చేకూరిందన్నారు. స్థానికంగా వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేయాలని కోరారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, యువ నాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, పంచాయతీ ఈఓ ప్రసాద్, శానిటరి ఇన్స్‌పెక్టర్ రవి, వార్డుమెంబరు నాగభూషణం, మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



దువ్వూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త:

ప్రభఉత్వం ఆడుదాం ఆంధ్ర.. ఇది అందరి ఆట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ క్రీడల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా తీసుకొని మరింత ప్రతిభ కనబరచాలన్నారు. దువ్వూరు మండలంలోని ఆరు కేంద్రాల్లో ఆడుదాం ఆంధ్రా నిర్వహించడం జరుగుతోందని తద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం ఉంటుందని ప్రతిభను గుర్తించి వారికి రాష్ట్ర, జాతీయ స్థాయి వేదికగా పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని ఈ పోటీలు డిసెంబరు 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు 47 రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయ మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు రమాకుమారి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ ఖాదర్ బాషా పాల్గొన్నారు. కృష్ణంపల్లెలో జడ్పీటీసీ ఏరువకృష్ణయ్య, దువ్వూరులో సర్పంచ్ చెంద్రాయుడు పోటీలు ప్రారంభించారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చారిత్రాత్మకం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

బి.కొత్తకోట, డిసెంబరు 26, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చారిత్రాత్మకమైందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం బి.కొత్తకోట మండలం నగర పంచాయతీలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వందలాది మంది జన సందోహం మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు మానసిక ఉల్లాసం, శరీరదారుఢ్యం, ఐకమత్యం పెంపొందుతాయన్నారు. ఈ క్రీడల్లో విద్యార్థులతో పాటు గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరూ పాల్గొని క్రీడల పట్ల ఆసక్తి పెరగడానికి దోహదపడుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీల క్రీడాకారులతో పరిచయం చేసుకొని అనంతరం తాను సైతం క్రీడల్లో పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, జడ్పీటీసీ రామచంద్రయ్య, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గృహ సారథులు, వాలంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ ద్వారానే పేద ప్రజలకు ఆరోగ్య భద్రత

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే ఆరోగ్య భద్రత ఉంటుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ఏర్పాటుచేసిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15సంవత్సరాల క్రితం డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల వరకు వర్తింజచేశారన్నారు. అదే పథకాన్ని చంద్రబాబు, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కొనసాగించారన్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత మెరుగుపరిచి 3255జబ్బులకు పెంచి 25లక్షలు వర్తింపచేసేలా పథకాన్ని రూపుదిద్దారన్నారు. ప్రతి పేద కుటుంబానికి 25లక్షలతో ఆరోగ్యశ్రీ కార్డు ఒక సంజీవనిలా పనిచేస్తుందన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో పేదరికమే ప్రామాణికంగా నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు మేలు జరిగి ఉంటేనే తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా తనను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, సర్పంచ్, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, ఉపసర్పంచ్ మార్తల రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఐదు సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర ప్రారంభం



మైదుకూరు రూరల్,డిసెంబర్ 26,ప్రభాతవార్త:

మైదుకూరు మండల రూరల్ పరిధిలోని నంద్యాలపేట 1 గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో మైదుకూరు మండల అధ్యక్షులు,ఉపమండల అధ్యక్షులు, సర్పంచి, మండల స్పెషల్ ఆఫీసర్, కాన్స్టెన్సీ స్పెషలాఫీసర్,ఎంపీడీఓ,పాల్గొన్నారు. మొదటిరోజు క్రికెట్ ఆటను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాన్స్టెన్సీ స్పెషలాఫీసర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటగా రాష్ట్రవ్యాప్తంగా ఆడదాం ఆంధ్ర ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఐదు ఆటలను ఆడించడం జరుగుతుంది. ఇక్కడ ఆటలాడుటకు నమోదు చేసుకున్న ప్రతి క్రీడాకారుడు పాల్గొనవలెను అని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా 15 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వయసు ఉన్న గ్రామ ప్రజలు ఎవరైనా ఈ ఆటల్లో పాల్గొనవచ్చు ఇంకా ఎవరైనా ఉత్సాహంగా ఉండి ఆట్లాడుటకు ముందుకు వచ్చినట్లయితే వారిని కూడా నమోదు చేసుకుని ఆటలాడించడం జరుగుతుందని చెప్పారు. ఈరోజు ప్రారంభించిన సచివాలయంలో నంద్యాల పేట,ఒనిపెంట, ఆదిరెడ్డిపల్లి, శెట్టిగుంట, గంజికుంట పరిధిలో క్రికెట్ ఆటలాడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఓటిఎస్ పథకం అమలు చేయండి

సీఎంకు ఆడిటర్ షరీఫ్‌ఖాన్ వినతి

కడప, డిసెంబరు 26 ప్రభాతవార్తః



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యాపారస్తుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటిఎస్ పథకం అమలు చేయాలని ఏపి ట్యాక్స్ ప్రాక్టిషనర్స్ అండ్ కన్సల్టెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్ పఠాన్ షరీఫ్ ఖాన్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. జిల్లా పర్యటనలో ఉన్న సిఎంకు షరీఫ్‌ఖాన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ మరికొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు వ్యాపారస్తులు స్థితిగతులను పరిశీలించిన తరువాత ఒటిఎస్ ( వన్ టైం సెటిల్మెంట్) పథకం తీసుకువచ్చారని సిఎంకు వివరించారు. ఎపిలో ఈ పథకం అమలు చేసినట్లయితే రాష్ట్ర చరిత్రలో వ్యాపార వర్గాలకు గొప్ప సహాయం చేసిన సిఎంగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వ్యాపారుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ఒటిఎస్ పథకం అమలు చేయాలని కోరారు. ఈ పథకం అమలు గురించి వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్‌కు నవంబర్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్యవర్గాలు, ఆడిటర్ల ద్వారా నివేదికలు తెప్పించుకుని తమకు పంపించారని గుర్తు చేశారు. సహృదంలో ఒటిఎస్ అమలు చేయాలని కోరారు.

## వత్తలూరులో ఆడుదాం ఆంధ్ర

పుల్లంపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం వత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతి ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ( ప్రారంభించారని, ఈ విధంగా మన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా వత్తలూరు, అనంతసముద్రం, తిప్పాయపల్లె గ్రామ పంచాయతిల నుండి రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడల్లో ఆడేవారు పాల్గొన్నారు. మంచి నైపుణ్యంతో ఈ క్రీడల్లో విజయం సాధించి మండలస్థాయికి, నియోజకవర్గస్థాయికి, జిల్లా స్థాయికి, రాష్ట్రస్థాయికి వెళ్లి మన గ్రామానికి మంచిపేరు, ప్రతిష్టను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని గ్రామీణప్రాంతాల్లోని యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వత్తలూరు, అనాసముద్రం, తిప్పాయపల్లె గ్రామాలకు సంబంధించిన ప్రజలు, అధికారులు, సిబ్బంది, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి పోటీలను సంబంధిత అధికారులు నిర్వహించారు. అనంతంపల్లెలో ఎంపిపి బాబుల్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషం. ఇక్కడ ఉదయాన్నే మండల పరిషత్ అధికారులు, ఎమ్మెల్యే కొరముట్ల పాల్గొంటారని ప్రకటించినా అంతకుముందే ఎంపిపి బాబుల్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది.

## ముఖ్యమంత్రి ఉద్దేశ్యం క్రీడలతో మమేకం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు ఖ్యాతిని కల్పిస్తూ ఆడుదాం ఆంధ్ర అనే అకార్యక్రమాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ముఖ్యమంత్రి క్రీడలతో ప్రతిభను కనబరచిన ప్రతిఒక్కరికి ప్రత్యేక విభాగంలో అందరూ ఆరోగ్యం, సంస్కృతి, ప్రతిభ అన్ని వెలుగులోకి వస్తాయని అన్నారు. ప్రతిఒక్కరు ఇటువంటి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధను కనబరచి రాష్ట్రం, దేశం ఖ్యాతులను సంపాదించుకునే దిశగా క్రీడలు ఆడాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో వైసిపి ప్రభుత్వం క్రీడల ద్వారా మరింత ఉత్తేజపరిచే విధంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ముజీబ్, సుధాకర్‌రాజు, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, భుజంగేశ్వర ఆలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, పోకల యోగానంద్, రమేష్, నాగేంద్ర, సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, చంద్రశేఖర్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత జిల్లాను చేద్దాం

డియంహెచ్ఓ కొండయ్య

రాయచోటి,డిసెంబర్26, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లాలో కుష్టు వ్యాధి రహిత జిల్లాను చేద్దామని జిల్లా వైద్యాధికారి కొండయ్య అన్నారు. డిసెంబర్ 27 నుండి జనవరి 12 వంకు సమగ్ర సర్వే పకడ్బందీగా చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సర్వే పై ఇప్పటికే ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఎంపిక చేయబడిన వాలంటీర్లుకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఈ సర్వే పక్షం రోజుల పాటు నిర్వహించి కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి చికిత్సలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఓటర్ల నమోదుపై బీఎల్ఓలే కీలకం

– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘువేంద్ర

తంబళ్లపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఓటర్ల నమోదు, తప్పొప్పుల సవరణ ప్రక్రియలో బీఎల్ఓలు తహసీల్దారు శ్రీనివాసులు సారథ్యంలో కీలకంగా పని చేశారని ప్రశంసించారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఓలతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ల నమోదులో అధికారుల పనితీరు బాగుందని ఎన్నికల నిర్వహణపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల అధికారి రాఘవేంద్ర మాట్లాడుతూ ఓటర్ల నమోదు కార్యక్రమం నుంచి నిష్పక్షపాతంగా వ్యవహరించామని ఎన్నికల నిర్వహణలో సైతం కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఓటర్ల నమోదు, ఇతర సమస్యలపై తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో తహసీల్దారు శ్రీనివాసులతో పాటు పలు రాజకీయ నాయకులు, బీఎల్ఓలు, కంప్యూటర్ ఆపరేటర్లు కిశోర్, దినకర్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె వాయిదా

మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :

సమస్యలపై సమ్మె చేపట్టదలచిన మున్సిపల్ కార్మికుల సమ్మెను జనవరి 6కు వాయిదా వేసినట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు వాయిదావేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

## ఉపాధ్యాయుడు సతీమణి మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

రామాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:



మండలంలోని చిట్లూరు గ్రామం ఏకిలపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు భూషణ్‌రెడ్డి సతీమణి మల్లిక గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. మల్లిక భౌతిక కాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులు, పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, చలమారెడ్డి, నరసింహారెడ్డి, నరసింహులు, వెంకటరమణ, విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నేత పోల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం

మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్లు

బద్వేలు, డిసెంబరు 26 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ సమావేశంలో సమస్యలను సభ దృష్టికి తెచ్చినపుడు వాటిని పరిష్కరించడమా లేదా పరిష్కారం కాలేదా అనే విషయాన్ని మళ్లి సమావేశంలో అధికారులకు తెలియజేస్తే అపుడు వాటి స్థితిగతులు తెలుస్తాయని అలాకాకుండా నిర్లక్ష్యంగా ఉండడం ఏమిటని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి అధికారుల తీరుపై మండిపడ్డారు. మంగళవారం మున్సిపాలిటీలో జరిగిన సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ సమావేశాలు జరిగినపుడు సమస్యలను అధికారులకు తెలియజేస్తే వాటిని పట్టించుకోవడం లేదని ఆ సమస్యలు అలాగే తిష్ట వేయడంతో ప్రజలు మాపై మండిపడుతున్నారని అలాంటపుడు సభ దృష్టికి సమస్యలు తేవడం ఎందుకని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రామాపురంలో నీటి సమస్య ఉందని గత మూడు సమావేశాలుగా తెలియజేస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ విషయాన్ని తెలియజేశామని గడపగడప కార్యక్రమంలో కూడా ఆ ప్రాంత ప్రజలు నీటి సమస్య పరిష్కరించాలని సభ దృష్టికి తెచ్చారని ఇంతవరకు ఎందుకు పరిష్కరించలేదని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. మిగిలిన వార్డులలో కూడా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఎన్నిసార్లు సభ దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండా పోతోందని కౌన్సిలర్లు అన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. వార్డు కౌన్సిలర్ చెన్నయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు కూడా ఇంటిపట్టాలు ఇచ్చే విషయంపై ఎమ్మెల్యే, చైర్మన్‌కు విన్నవించారు. కౌన్సిలర్లకుప్రో టోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి వచ్చినపుడు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశానికి సగం మందికిపైగా కౌన్సిలర్లు గైర్హాజరయ్యారూ. తూతూ మంత్రంగా జరిగే సమావేశానికి రావడం ఎందుకని ఒక్క సమస్య కూడా పరిష్కారం కానపుడు సమావేశాలకు వచ్చి ప్రజల దగ్గర చెప్పుకోలేని పరిస్థితులు ఉన్నప్పుడు సమావేశాలకు రావడం ఎందుకని బయట చెబుతున్నట్లు సమాచారం.

## ఆడుదాం ఆంధ్రతో యువతలో నూతనోత్సాహం

సంబేపల్లె, డిసెంబరు 26, ప్రభాతవార్త:



ఆడుదాం ఆంధ్ర క్రీడలు గ్రామీణ యువతలో నూతన ఉత్సాహాన్ని నింపాయని మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మీ తెలిపారు. మంగళవారం దేవపట్ల సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 12 సచివాలయాల పరిధిలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, కోఖో, బ్యాడ్మింటన్ క్రీడలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు స్థానిక నాయకకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దారు మహేశ్వరి బాయి, ఎంపీడీవో నరసింహులు, ఉప మండలాధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు, సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, చిదంబరరెడ్డి, పాల వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## రాజంపేటలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన 'పోలా'

రాజంపేట అర్బన్, డిసెంబరు 26 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాజంపేటలో మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డితో కలిసి క్రికెట్ ఆడి ప్రారంభించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారని ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మండలస్థాయిలో ప్రతిభచూపిన జిల్లాస్థాయికి, జిల్లా స్థాయిలో కూడా ప్రతిభ చూపినట్లు అయితే రాష్ట్రస్థాయిలో ఆడడం ద్వారా గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్లు సూరి, న్యామతుల్లా, సనిశెట్టి నవీన్‌కు మార్, పార్టీ నాయకులు ఎస్.మునాఫ్, తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ పోటీలను విశ్రాంత పిఇటి షామీర్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చిట్వేలిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

చిట్వేలి, డిసెంబరు 26 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం చిట్వేలి మండలంలో ఘనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని మహారాజపురంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి ప్రారంభించిన చిట్వేలి గ్రామం ఉన్నత పాఠశాలలో వైసిపి సీనియర్ నాయకులు ఎల్వి మోహన్‌రెడ్డి అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి వారి ఎదుగుదలకు ఉపయోగపడడమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం లక్ష్యమని వారి ఇరువురు అన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో బాస్కెట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. కాగా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో పాత చిట్వేలి, బ్రాహ్మణవీధి జట్లు గెలుపొందాయి. కార్యక్రమంలో ఎంపిడిఓ శివరాం, తహశిల్దారు శిరీష, ఎంపిపి చంద్ర, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర



ముద్దనూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:

ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమును నిర్వహించిన ఆటల పోటీలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి, ఉప్పలూరు గ్రామ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ పర్యవేక్షణాధికారి వెంకటకృష్ణారెడ్డి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి భారతీలు తెలిపారు. ఈ సంధర్భంగా పర్యవేక్షణాధికారి మాట్లాడుతూ మంగళవారం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లాలోని నల్లపాడులో ఉన్న లయోల పబ్లిక్ స్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించారని తెలిపారు. తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలో ఉన్న గ్రామ, వార్డు సెక్రటేరియట్, మండల, నియోజికవర్గ స్థాయిలో ఆటల పోటీలను నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివరిస్తున్న యువతలో ఆటల పోటీలు నిర్వహించి ఉత్తేజాన్ని వెలికి తీసి వారిలో ప్రతిభను గుర్తించేందుకు ఈ బృహత్తర ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమును రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి వరకు వివిధ ఆటల్లో ప్రతిభను గుర్తించి ప్రభుత్వం వారికి ప్రోత్సహకాల రూపములో నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, సత్కారాలు చేస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలవలి గ్రామ వైసిపి నాయకుడు వరకుమార్, కొలవలి పంచాయతీ కార్యదర్శి అశోక్‌రెడ్డి, నాగేంద్ర, శశిధర్, రామసుందర్‌రెడ్డి మరియు సచివాలయం సిబ్బంది. అలాగే ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, వీరభద్రుడు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, బాలల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబు, పిడి మాధవరెడ్డి, దేవిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందాలంటే క్రీడలు ఎంతో అవసరం అని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారావు, ఎంపిటిసి ఇంద్రాణి, సర్పంచ్ సరళ పాల్గొన్నారు.